సమస్యలు పరిష్కరించండి

ఫుట్ ఓవర్ బ్రిడ్జిని పొడిగించాలి- డిస్‌ప్లే కోచ్ నెంబర్లు ఏర్పాటు చేయండి- రైల్వే జీఎంకు పలు పార్టీల వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక రైల్వేస్టేషన్ ప్రాంగణంలో ఉన్న ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని పొడిగించడం ద్వారా పట్టణ ప్రజల రాకపోకల సౌకర్యాన్ని పునరుద్ధరించాలని మండల సీపీఐ ఆధ్వర్యంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌జైన్‌కు వినతిపత్రం అందజేశారు. మంగళవారం రెల్వేజీఎం ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్‌లో రైల్వే పార్కు, ఆర్‌పీఎఫ్ బ్యారకర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనను కలుసుకున్న సీపీఐ నాయకులు భవానీ శంకర్,చాంద్‌బాష, రాధాకృష్ణ, యోహాన్, గంగాసురేష్, ఇక్కడి సమస్యలను వివరించారు. రైల్వేస్టేషన్‌లో వృద్ధులు, వికలాంగులు 1 నుంచి 2వ ప్లాట్‌ఫారమ్ మీదకు వెళ్లేందుకు వీలుగా లిఫ్టు సౌకర్యం కల్పించాలని డిస్‌ప్లే కోచ్ నెంబర్లు ఏర్పాటు చేయాలని, రెండవ ప్లాట్‌ఫారమ్‌లో మరుగుదొడ్లను వినియోగంలోకి తేవాలని అలాగే 1, 2 ప్లాట్‌ఫారాలలో తగినన్ని షెడ్లను ఏర్పాటు చేసి నిరంతరం మంచినీటి సౌకర్యాన్నికల్పించాలని వారు వినతి చేశారు. ఎర్రగుంట్ల పట్టణం రైల్వేలైన్ల కారణంగా రెండుగా విభజితమైన విషయాన్ని వారు ఆ వినతిపత్రంలో గుర్తుచేశారు. ఎన్నో ఏళ్లుగా రాకపోకలకు అనువుగా ఉన్న దారులను మూసివేయడం ద్వారా 2కిమీ మేర దూరాన్ని రైల్వే ఓవర్‌బ్రిడ్జి గుండా నడవాల్సివస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

వైసీపీ ఆధ్వర్యంలో: స్థానిక రైల్వేస్టేషన్‌లోని సమస్యలపై అధికార వైసీపీ నేతలు కూడా రైల్వే జీఎంను కలిశారు. పార్టీ మండల ఇన్‌చార్జి మూలె సురేంద్రారెడ్డి సారథ్యంలో జక్కు చెన్నకృష్ణారెడ్డి, మహ్మద్ అలీ, ఎరికల్‌రెడ్డి, వగ్రా దేవిడ్, మోపూరి ప్రశాంత్, మహ్మద్ రఫీ తదితరులు అరుణ్‌కుమార్ జైన్‌కు సమస్యలు వివరించారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి దారి సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని కోరారు.

బీజేపీ ఆధ్వర్యంలో: అలాగే బీజేపీ ఆధ్వర్యంలో జెడ్‌ఆర్‌యుసీఎల్ సభ్యులు చదిపిరాళ్ల శివనారాయణరెడ్డి కూడా పలు సమస్యలను రైల్వే జీఎం దృష్టికి తెచ్చారు. ప్రయాణీకుల సౌకర్యార్థం పలు రైళ్లను ఎర్రగుంట్లలో నిలుపుదల సౌకర్యం కల్పించాలని గోవా, షిరిడి నగరాలకు వారానికి ఒకమారు నడుస్తున్న రైళ్లను ప్రతి రోజు నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరగా సాధ్యాసాధ్యాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని జీఎం ఆయనకు సమాధానం ఇచ్చారు.

పదే పదే సీమను మోసం చేస్తున్న సీఎం జగన్: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: రాయలసీమ వాసిగా ఉంటూ ముఖ్యమంత్రి జగన్ సీమకు పదేపదే మోసం చేయడం శోచనీయమని మీడియా చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై కోర్టు ను సీమలోని కర్నూల్ లో ఏర్పాటు చేస్తామని జగన్, ఆయన పార్టీ వారు పదే పదే చెబుతారు ఒక వైపు, హై కోర్టు అమరావతి లోనే ఉంటుంది. న్యాయ మూర్తులకు, సిబ్బందికి ప్రభుత్వం నివాస వసతి కల్పించింది. హై కోర్టు ను అమరావతి నుంచి కర్నూలుకు తరలించే అంశం ముగిసిన అధ్యాయమని నిన్నటి రోజు రాష్ట్ర ప్రభు త్వం తరుపున వాదించిన సీనియర్ న్యాయవాది వేణుగోపాల్ సుప్రీం కోర్టులో చెప్పారన్నారు. ఎందుకు ఈ ద్వంధ్వ నీతి? ఎందుకు ఈ మోసం? అని ఆయన ప్రశ్నించారు. జగన్ పాలనలో సీమకు నవ మోసాలు, నవ ద్రోహాలు జరిగాయన్నారు. నిధుల కొరతతో రాయలసీమ సాగనీటి ప్రాజెక్టులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉండి పోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోని కారణంగా రాబోవు రోజుల్లో సీమ సాగునీటి ప్రాజెక్టులు నిరుపయోగం అవుతాయని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా జగన్ రాయలసీమకు న్యాయం చేయాలని ఆయన కాంగ్రెస్‌పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు.

పారామెడికల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర-వేంపల్లె: అన్ని అర్హతలు ఉన్న డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులందరిని వెంటనే రెగ్యులర్ చేయాలని ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చాలా మంది 55 సంవత్సరాల వయస్సు పైబడిన వారే ఉండి రిటైర్మెంట్‌కు దగ్గరగా ఉన్న ప్రతి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగి రెగ్యులర్ చేసి వారికి ఆత్మ సంతృప్తి చెందేటట్లు చేయాలని కోరారు. ప్రభుత్వ పెద్దల మాట ప్రకారం ప్రభుత్వము, ప్రభుత్వ ఉద్యోగులు వేరే కాదని, రెండు ఒకటే అనేది ఎంత నిజమో, ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులను విడదీసి చూసేది, చూపించేది మంచిది కాదని, అందరూ సమాజంలో భాగమేయని గ్రహించాలని ఆయన కోరారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడుగా ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ముఖ్యమంత్రిగా అమలు చేసి ప్రజల మద్దతుతో మరోసారి ముఖ్యమంత్రిగా కావాలని ఆకాంక్షించారు.

అన్ని ప్యాసెంజర్ రైళ్లు నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర - కొండాపురం : కరోనా కంటే ముందుగా కొండాపురం లో నిలిపే ప్రతి ప్యాసెంజర్ రైలును నిలుపుదల చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో మంగళవారం సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ కొండాపురం పర్యటన సందర్భంగా ఆయనని కలిసి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలనుండి ఇక్కడ నిలిపే రైళ్లు ఇప్పుడు నిలపకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయం పైన అన్ని ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ఎప్పటికప్పుడు రైల్వే అధికారులను కలిసి సమస్యలు విన్నవిస్తున్న అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ రెండు రైళ్లు ఆపడానికి చర్యలు తీసుకుంటామని కానీ ఇక్కడ నుండి ప్రయాణం చేసే వారు కచ్చితంగా టికెట్ కొనుగోలు చేయాలని తెలిపారు. అఖిలపక్షం వారు కనీసం మూడు రైళ్లు ఆపాలని టికెట్స్ కొనుగోలుకు అందరూ సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేత శివనారాయణ రెడ్డి, వైస్సార్సీపీ మండల కన్వీనర్ నిరంజన్ రెడ్డి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి దేవగుడి భూపేష్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప రిమ్స్ రోడ్డు రామచంద్రయ్య కాలనీలో వెలసిన శ్రీ వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యే శ్వరస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి, ఆలయ 34వ షష్ఠి మహోత్సవాల సందర్భంగా శ్రీ వల్లి దేవ సేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం ఆలయ ధర్మకర్త జోగినేనీ రామచంద్రయ్య, మేనేజర్ చంద్ర కుమార్ ల ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో వైభవంగా కల్యాణం జరిపారు. సుప్రభాతసేవ, ధ్వజారోహణం, తోమాలసేవ, నవగ్రహపూజ, గణపతి పూజ, పాలకావడి, పూలకావడి, పుణ్యావచనము శ్రీ అమ్మవారికి, స్వామి వారికి విడిది కార్యక్రమమం, ఎదురుకోళ్ల కార్యక్రమం జరిగాయి. మంగళవారం సుప్రభాతసేవ, అభిషేకం, గోమాతసేవ, సహస్రనామావలి, అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి కళ్యాణం వేదపండితులు ఆలయ ధర్మకర్త జోగి నేనీ రామచంద్రయ్య, మేనేజర్ చంద్ర కుమార్,ల ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో అత్యంత వైభవంగా కల్యాణం నిర్వహించారు. భక్తులు స్వామి వారి కల్యాణం తిలకించి పరవశమయ్యారు అనంతరం పూర్ణాహుతి, తీర్థప్రసాదాలు అందించారు. తదనంతరం ఈ కార్యక్రమాలకు హజరైన భక్తులకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

5న టీఎన్ఎస్ఎఫ్ నిరసన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో టీ.ఎన్.ఎస్.ఎఫ్ కడప పార్లమెంట్ అధ్యక్షులు గొరిగెనూరు సుధీర్ రెడ్డి, టీ.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ మాట్లాడుతు ఈ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుండి ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లో సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబంది పడ్తున్నారని అన్నారు. అలాగే మెస్ ఛార్జిలు పెంచాలని, హాస్టలు మెయింటనెస్ లేక అనేక సంక్షేమ హాస్టలు మూతపడాయి అన్ని విమర్శించారు.ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ హాస్టలో సదుపాయాలు కల్పించాలని డిసెంబర్ 5వ తారీఖున కడపలోని కలెక్టరేట్ దగ్గర శాంతియుతంగా నిరసన కార్యక్రమం అనంతరం కలెక్టర్‌కి స్పందన కార్యక్రమం లో రిప్రెసెంటేషన్ కార్యక్రమానికి.. కడప జిల్లా టీఎన్ఎస్ఎఫ్ నాయకులు అందరు వచ్చి విజయవంతం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో టీ.ఎన్.ఎస్.ఎఫ్ కడప నాయకులు ఆబ్జాల్, టీ.ఎన్.ఎస్.ఎఫ్ కడప నగర అధ్యక్షులు అనిల్, టీ.ఎన్.ఎస్.ఎఫ్ జమ్మలమడుగు కార్యదర్శి భాను, టీ.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు తిరుమలేశ్, ఈశ్వర్ నాయక్, బిల్లా నవీన్, ఓబులేసు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బద్వేల్ : ఏఐటీయుసి జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో జెవి భవనం నందు పట్టణ కమిటీ సమావేశం నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ నెల16నుండి 20 వరకు జరగబోవు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా చట్టాలు చేయడం కార్మికులకు అనుకూలంగా ఉండే చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం సిగ్గుచేటని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక కార్మికులు పెద్ద ఎత్తున కేరళలో జరుగుతున్నటువంటి జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, ఏరియా అధ్యక్ష కార్యదర్శులు జిఎల్ నరసింహ, పీవీ రమణ, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇర్ల నాగేష్, ఇమ్మానియేల్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మల్లికార్జున, మినీ లారీ యూనియన్ అధ్యక్షులు రవీంద్ర, నాయకులు మధు, తంబి, రాము పాల్గొన్నారు.

సుందరీకరణ పనులు చేపట్టాలి: సీపీఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరం 40వ డివిజన్ పరిధిలో ఉన్న మరి యాపురం స్కూల్/ చర్చి వద్ద మూడు రోడ్ల మధ్య కూడలి (సర్కిల్) ఏర్పాటు చేసి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ, తాలూకా జోన్ కార్యదర్శి సావంత్ సుధాకర్ లు డిమాండ్ చేశారు. మరియాపురం చర్చి వద్ద మూడు రోడ్లు కలిసే ప్రాంతాన్ని మంగళవారం వారు పరిశీలించారు. సుందరీకరణ పేరుతో మరియాపురం చర్చి సంబంధిత బిల్డింగులు వద్ద నబీకోట మీదుగా కోటిరెడ్డి సర్కిల్ కు వచ్చే దారినీ కుదించే పద్ధతిలో ఫుడ్ కోర్టుల నిర్మాణం చేపట్టడం తగదన్నారు. సుందరీకరణ పేరుతో మెయిన్ రోడ్ల మీద అభివృద్ధి చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. 80 అడుగుల రోడ్డు కావాలని ఈమధ్య మాసాపేటలో నిర్దాక్షణంగా మున్సిపల్ కార్మికుల ఇల్లు తొలగించిన రెవెన్యూ, కార్పొరేషన్ యంత్రాగం, మరియాపురం చర్చి వద్ద 80 అడుగుల లోపే కార్పొరేషన్ పాలక అధికార యంత్రాంగం ఫుడ్ కోర్టుల పేరుతో నిర్మాణంలు చేపట్టడం దారుణమన్నారు. కోటిరెడ్డి సర్కిల్ కు వచ్చే దారి, ఐటిఐ సర్కిల్ కి వెళ్లే దారి, బిల్డప్ కు వచ్చే దారిల మధ్యగల చర్చి/స్కూల్ వద్ద గల మూడు రోడ్ల మధ్య కూడలి(సర్కిల్)ని ఏర్పాటుచేసి సుందరీకరణ పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం

విశాలాంధ్ర-కాశినాయన : ఫ్యామిలీ ఫిజిసియన్ కాన్సెప్ట్ వద్ద మాను హెల్త్ వెల్నెస్ సెంటర్ నందు డాక్టర్ వెంగలరావు గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కాన్సెప్ట్ నందు డెంగు, మలేరియా, షుగర్, బీపి, హెచ్ ఐ వి, గర్భిణీ స్త్రీలకు పరీక్ష లు, ఈ సి జి, పక్షవాతం, గుండె కు సంబంధించి న పరీక్షలు, అందుబాటు లో ఉన్నాయని డాక్టర్ వెంగలరావు, సి హెచ్ ఓ నరసింహులు తెలిపారు.14రకాల పరీక్షలు,67రకాల మందులు అందుబాటులో ఉన్నాయని సి హెచ్ ఓ నరసింహులు తెలిపారు. ప్రతి ఒక్క పేషెంట్ ఈ కాన్సెప్ట్ ను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి అన్నారు. షుగర్, బీపి, గర్భవతులకు రక్త పరీక్ష లు చేసి వారికి మందులు ఇవ్వడం జరిగింది. చిరు వ్యాధులు అయిన జ్వరం, జలుబు, దగ్గు, వళ్ళు నొప్పులు, చిన్న దెబ్బలకు, చర్మ వ్యాధులకు వైద్యం అందించి వారికి మందులు ఇవ్వడం జరిగింది. దీ ర్ఘ కాలిక వ్యాధులతో బాధ పడుతున్న బెడెడ్ పేషెంట్స్ ను వారి ఇంటి వద్ద పరామర్శించటం జరిగింది. బెడెడ్ పేషెంట్ గుండె జబ్బుతో బాధ పడుతున్న ద్వారం చెర్ల నారాయణ రెడ్డి ని డాక్టర్ వెంగలరావు వారి ఇంటి వద్ద కు వెళ్లి పరామర్శించటం జరిగింది. వద్ద మాను గ్రామం లోని అంగన్ వాడి కేంద్రంలోని పిల్లలను పరీక్ష చేసి రక్త హీనత వున్న పిల్లలకు ఐరన్ సిరఫ్ అందజేయడం జరిగింది.. అంగన్ వాడి కేంద్రం చుట్టు ప్రక్కల పరిశుభ్రముగా ఉంచుకోవాలని, పిల్లల కు పెట్టే భోజనం పరిశుభ్రముగా పెట్టాలని, పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి వెంగల రావు అంగన్వాడీ టీచర్ కు తెలియ జేశారు.ఈ కార్యక్రమం లో అబ్సర్వర్ రాఘవ రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ పద్మ సచివాలయం ఏ యస్ యం మెహరున్నిశ, అంగన్వాడీ టీచర్ రమాదేవి,104వాహనం డ్రైవర్ రవి, ఆశా కార్యకర్త లక్ష్మీదేవి, వద్దమాను, సిద్దాయపల్లి, వంకమర్రి, చిన్నాయపల్లి గ్రామప్రజలు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని పెద్ద చెప్పాలి జడ్పీహెచ్ ఉన్నత పాఠశాలలో డీఈవో దేవరాజ్ తనిఖీ నిర్వహిం చారు. పదో తరగతి చదువు తున్న విద్యార్థులను మంచి శాతంతో కూడిన మార్కులు ప్రతి విద్యార్థి తీసుకు రావాలని తెలిపారు అందుకు ఉపాధ్యాయులు తెలిపిన పాఠాంశాలను శ్రద్ధగా విని మంచి శాతంను పరీక్షలు సాధించాలని ఆయన విద్యార్థులను సూచిం చారు. గతంలో పలు పాఠశాలలు వంద శాతానికి తక్కువగా ఉన్న పాఠశాలకు పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల అధికారి జాఫర్ సాదిక్ పాఠశాల హెచ్‌ఎం జాఫర్, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలి : టీడీపీ

విశాలాంధ్ర -మైదుకూరు : చాపాడు మండలంలోని వెదురూరు ఇసుక రీచ్ పేరుతో కమలాపురం మండలంలోని సంబ టూరు, విభరాపు రం, గంగవరం రెవెన్యూ గ్రామాల పరిధిలో దాదాపు సంవత్సరం నుంచి హిటాచీ యంత్రాలతో పగలూ, రాత్రి తేడా లేకుండా వందలాది భారీ వాహనాల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సంబంధిత అధికారులకు, రెవెన్యూ, కలెక్టర్ కు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా చర్యలు తీసుకోలేదని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా గత మూడేళ్ళుగా వెదురూరు ఇసుక రీచ్ లో అక్రమంగా ఇసుకను తరలించారని, సంబందిత అధికారులు చర్యలు తీసుకోకపోతే కోర్టు ఆశ్రయిస్తామన్నారు. ప్రశ్నించిన రైతులను బెదరించి అడ్డగోలుగా ఇసుక తవ్వారని మైదుకూరు టిడిపి ఇంఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. అక్రమ మైనింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోకపోగా ఇది అక్రమంగా జరుగుతుందని పోరాటం చేసిన తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి, రైతు నాయకుడు ప్రభాకర్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులు తక్షణమే ఎత్తివేయాలని లేని పక్షంలో కమలాపురం మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్వారీ దగ్గర నిరసన దీక్ష చేపడతామని పోలీసులను హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో పుత్తా ఎల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మండల కన్వీన రాఘవరెడ్డి, దివాకర్ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, కాపు ప్రచార కార్యదర్శి దాదిరామయ్య,విబరాపురం రాఘవరెడ్డి, ఎర్రబల్లి చిన్న సుబ్బారెడ్డి ఐటీడీపి నరసింహ, ఆవుల నాగేంద, కమలాపురం,మైదుకూరు నియోజకవర్గం టిడిపి నాయకులతో సహా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు రక్షణ కల్పిద్దాం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండల సమాఖ్య ఆఫీస్ లో మంగళవారం జెండర్ కార్యక్రమం పై అవగాహన సమావేశం మండల సమాఖ్య ఏపీ ఎం జి ప్రకాష్ రావు డిఆర్డిపి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి, వెంగముని రెడ్డి హాజరయ్యారు. వారు ఏపీఎం జి.ప్రకాష్ రావు డిఆర్డిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లింగవివక్షత, మహిళలపై వేధింపులు, హత్యలు, వివక్షత, మానవ అక్రమ రవాణా వంటివి రూపుమాపేందుకు గ్రామస్థాయి నుండి అవగాహన కార్యక్రమాలను నవంబర్ 25 నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం వెలుగు ఆఫీస్ నుండి బి.మఠం ఐదు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి మహిళ, పురుషుల హక్కులు భంగం కలిగించనని ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ భూమిరెడ్డి వసంత్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ, ఐసిడిఎస్ టీచర్లు,గ్రామ సంఘం ప్రతినిధులు, గ్రామ సంఘం అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన చిత్తా విజయప్రతాప్‌రెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల మండలం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. అక్కడి శానిటేషన్ పరిస్థితులను భోజనం వండే పరిస్థితులను స్టోర్ రూమ్‌ను అన్నిటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల ఆరోగ్యరీత్యా చక్కటి మెనూ ద్వారా ప్రధానోపాధ్యాయులు వారి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అందరికీ రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే బియ్యంలో ఫోర్ట్ ఫైడ్ రైస్ కలపడం వల్ల విద్యార్థుల్లో ఐరన్, బి విటమిన్ లోపాలను అధిగమించవచ్చన్నారు. విద్యాలయంలో అన్ని పరిశీలించి అక్కడ వసతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి ఆయన సతీమణి సునంద రెడ్డిలు పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు.

చెల్లికే న్యాయం చేయని సీఎం జగన్ : టీడీపీ



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సొంత చెల్లి కె న్యాయం చేయలేని ముఖ్యమంత్రి రాష్ట్రా ప్రజలకు న్యాయం చేస్తాడా అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి అన్నారు. వివేకా కేసు బదిలీ ప్రభుత్వానికి చెంపపెట్టు. జగన్ బాధ్యత వహించి తక్షణం సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వివేకా హత్య కేసును సుప్రీంకోర్టు తెలంగాణ రాష్టానికి బదిలీ చేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ముఖ్యమంత్రి బాధ్యత వహిస్తూ జగన్ కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే రాజీనామా చేయాలి. సొంత బాబాయ్ హత్య ను నిష్పక్షపాతంగా విచారణ జరగడానికి సహకరించని జగన్ సామాన్య ప్రజలక పరిస్థితి ఏంటో ప్రజలే ఆలోచించాలి. వివేకా కేసు బదిలీపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు ప్రభుత్వానికి చెంపపెట్టు. సొంత చెల్లి కె న్యాయం చేయాలని ముఖ్యమంత్రి ఆ పదవి దేనికో? రాష్ట్ర పోలీసుల పై నమ్మకం లేక ఇతర రాష్ట్రనికి బదిలీ చేశారు. ఇప్పటికైనా పరువు పోగొట్టుకున్న పోలీసులు సుప్రీంకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో కళ్లుతెరిచి నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. వివేకా కుమార్తెకు ఇప్పటికైన న్యాయం జరగాలని కోరుకుంటున్నామన్నారు.

ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం దినదినాభివృద్ధి జరుగుతున్న తరుణంలో ప్రజల అవసరార్థం విశ్వనాథ పురం ఎర్రముక్కపల్లి మీదుగా తిరుగుతున్న ప్రజలకు సౌకర్యార్థం కొరకు రైల్వే ఫ్లేఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని నగర డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి కోరారు. మంగళవారం సౌత్ రైల్వే జోన్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జై కలిసి కడప నగరంలోని విశ్వనాథపురం ఎర్రముక్కపల్లి మధ్యలో రైల్వే ఫ్లే ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు కొరకు వినతి పత్రం సమర్పించి, అనంతరం జిఎంను శాలువాతో ఘనంగా సన్మానించి స్వీటు అందించారు. ఆయనతో పాటు సంభటూరు ప్రసాద్ రెడ్డి, శ్రీ రంజన్ రెడ్డి, కలిశారు.

శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి: రూరల్ సీఐ

విశాలాంధ్ర - మైలవరం : ఎలాంటి ఘర్షణలకు దిగకుండా అందరు కులమతాల కతీతంగా పండుగలు, ఉత్సవాలు శాంతి యుతంగా జరుపుకోవాలని జమ్మలమడుగు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట కొండారెడ్డి సూచించారు. మంగళవారం సాయంత్రం జిల్లా ఎస్పి అన్బురాజన్, ఆదేశాల మేరకు వేపరాల మరియు దొమ్మర నంద్యాల గ్రామాల్లో మైలవరం పోలీస్ సిబ్బంది, వేపరాల దొమ్మర నంద్యాలగ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు మరియు మత పెద్దలు ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు అన్ని కులాల మతాల పెద్దలు ప్రజలతో కలిపి శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని శాంతి భద్రతలకు భంగం కలిగితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా ఆర్థిక నేరాలైన సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, లోన్,ఉద్యోగాలు ఇప్పిస్తామని చేస్తున్న మోసాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.గ్యాంబ్లింగ్,మట్కా, మద్యం,గంజాయి వంటి వాటి పై బానిస కాకుండా కుటుంబ జీవితం నాశనం చేసుకోకుండా ఆరోగ్యకర 'జీవితంకొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించడమే సీపీఐ లక్ష్యం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కడప జిల్లాలోని ప్రజలు నిత్యం కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన క్రమంలో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం 2011లో ఉక్కు ఉద్యమాన్ని ప్రారంభించిన కారణంగా అప్పటి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీగా కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ప్రభుత్వమే నిర్మాణం చేస్తుందని చట్టంలో చెప్పి, పనులు ప్రారంభించకపోవడం సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 9 నుంచి 13 వరకు కన్నెతీర్థం నుండి కలెక్టరేట్ వరకు జరుగుతున్న పాదయాత్రల గోడపత్రాలను సిపిఐ పోరుమామిళ్ల మండల సమితి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్, మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కడప రాయలసీమ జిల్లాల నుండి అనేకమంది మంత్రులు ముఖ్యమంత్రులు ప్రధాన మంత్రులు అయినప్పటికీ అభివృద్ధి శూన్యమన్నారు. రాజన్న పాలన తీసుకు వస్తానని గద్దెనెక్కిన జగన్ ఉక్కు పరిశ్రమ పూర్తి చేస్తానని నమ్మించి మోసం చేయడం అన్యాయం అన్నారు. ఉక్కు ఉద్యమంలో స్వయంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబులేసు, ఈశ్వరయ్య పాల్గొంటున్న నేపథ్యంలో ఈ ఉద్యమం రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా మలచ బోతున్నారన్నారు. ఈ గోడ పత్రాలను ప్రతి మండల, గ్రామీణ ప్రాంతాలలో సైతం అంటించి ఒక్క ఉద్యమ ఆవశ్యకతను ప్రజలకు అవగాహన కల్పిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ, మండల నాయకులు శ్రీను, చంద్ర, విష్ణు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించిన పాకా సురేష్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో 127 అక్రమ లేఅవుట్లు ఉన్నాయని కార్పొరేషన్ వారు కంప్లైంట్ ఇచ్చారు. వాటిని ప్రభుత్వం నిలుపుదల చేసింది, తదుపరి కోర్టు ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్స్ చేపడుతున్నారు. తద్వారా రిజిస్ట్రేషన్స్ డిపార్ట్మెంట్ ఆదాయం పెరిగింది. స్థలాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు వివిధ రకాల కఠిన నిబంధనలవల్ల విఎల్టీ వేయించుకోవడానికి ప్లాన్ పెట్టుకోవడానికి ముందుకు రావడం లేదు. దీనికి ప్రధాన కారణం అన్నదికారిక లేఔట్లో ప్లాన్ తీసుకోవాలంటే సాధారణంగా చెల్లించే ఫీజులకు దాదాపు 3నుంచి 4రెట్లు అధికంగా చెల్లించాల్సి వస్తుందన్న భయం. ఈ భయంతో నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న నిర్మాణం పూర్తి చేసుకున్న ఇండ్లు దాదాపు 1000ఉన్నాయి. ఈ 1000 ఇండ్లలో ఇప్పటికే 30అడుగులు రోడ్స్ వీధి దీపాలు కాల్వలు మంచినీటి సరఫరా వసతులు ఉన్న నివాస సముదాయలు, జనావాశాల మధ్య ప్రభుత్వ కార్యాలలకు కళాశాలకు సమీపంలో ఉంటే వాటికీ సాధారణ ఫీజులతో ప్లాన్స్ ఇస్తే మధ్యతరగతి వారు ముందుకొస్తారు దీని ద్వారా నగరపాలక సంస్థకు కనీసం 5కోట్లు ఆదాయం వస్తుంది. జనవశలకు దూరంగా వ్యవసాయభూముల మధ్య అన్నీ వసతులతో ఏర్పాటు చేసిన లేఔట్స్ లో 14 శాతం అదనంగా వసూలు చేసి ప్లాన్స్ ఇవ్వడం ద్వారా మరో 3నుంచి 4కోట్లు ఆదాయం రావచ్చు. దీని వల్ల మధ్య తరగతి వారు దళారులను ఆశ్రీయించాల్సిన అవసరం ఉండదు. అధికారులు అవినీతికి పాల్పడడానికి ఆస్కారం ఉండదు. ప్రజల్లో అసంతృప్తి తగ్గుతుంది.ప్లాన్స్ ఇచ్చిన తర్వాత ఆస్తి పన్ను రూపంలో ఆదాయం అవుతుంది. వసతులు లేని,నివాసలకు దూరంగా ఉన్న లేఔట్స్ పట్ల కఠినంగా వ్యాహరిస్తే అక్కడ బిల్డర్స్ వసతులు కల్పించే అవకాశం ఇంటుంది. ఈ సమస్యను ఇలాగే వదిలేస్తే దళారులు లంచాలకు అలవాటుపడ్డ అధికారులు బాగుపడతారు. మధ్యతగతి వారు భయనోళనాలతో బ్రతకల్సి ఉంటుంది. నగరపాలశంస్థ కోట్ల రూపాయలు ఆదాయాన్ని కోల్పోవల్సి వస్తుంది. కాబట్టి ఈ సమస్యపై అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

సీఎం పర్యాటనా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టరు

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం పార్నపల్లె సమీపంలోని పెంచికల బసిరెడ్డి రిజర్వాయర్ వద్ద డిసెంబరు 2వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అందుకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టరు విజయరామరాజు అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. చిత్రావతి ప్రాజెక్టు వద్ద రూ.5.6కోట్లతో నిర్వహిస్తున్న పర్యాటక అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులకు సంబంధించిన లోటుపాట్లను సవరించాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పార్కింగ్ ఏరియా,తదితర ప్రాంతాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్పీడుబోటులో జేసీ సాయికాంత్‌వర్మ, ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డిలతో కలిసి జలవిహారం చేశారు. ఆయన వెంట ఎంపీపీ అమృతారెడ్డి, వైసీసీ సీనియర్ నేత బాబురెడ్డి, నీటిపారుదలశాఖ ఎస్ఈ మల్లికార్జునరెడ్డి, ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ సురేంద్రనాథ్, తహశీల్దార్ శేషారెడ్డి, ఎస్ఐ హృషికేశరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్డు పర్యటన

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణ వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనరు డాక్టర్ వరప్రసాద్‌లు మంగళ వారం పలు వార్డులను పర్యటించారు. ఈ సందర్భంగా కొత్త ఆర్ టి సి బస్టాండ్ వద్ద కొత్తగా చేపట్టిన నీటి సరఫరా పైప్ లైన్ షిఫ్టింగ్ పనులను పరిశీలించారు. అనంతరం పాత కూరగాయల మార్కెట్ నందు జరుగు తున్న మార్కెట్ ఆధునీకరణ పనులను పరిశీలించారు. పా డా ఓఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి సూచించిన విధంగా డిసెంబర్ నెల చివరి నాటికి అభివృద్ధి పనులను పూర్తి చేయుటకు గట్టిగా చర్యలు చేపట్టాలని వారు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

అట్టహాసంగా క్రీడాపోటీలు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం ఇడుపుల పాయ ట్రిపుల్‌ఐటీ క్రీడామైదానంతో సోమవారం అట్టహాసంగా పోటీలను ఏర్పాటు చేశారు. ఈ పోటీలల్లో ఒంగోలు, నూజివీడు, శ్రీకాకుళం క్యాంపస్‌కు సంబంధించిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలను డైరెక్టరు సంధ్యారాణి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఈ పోటీలల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలన్నారు. నేటి ఓటమి రేపటి విజయానికి నాంది అన్న స్ఫూర్తితో ముందుకు సాగాలని తెలిపారు. ఈ పోటీలను పీడీలు పివి రమణారెడ్డి, బాల ఓబయ్యలు పర్యవేక్షించారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-ఖాజీపేట : క్రీడల వల్ల విద్యార్థులకు మానసికోల్లాసం లభిస్తుందని భీరం శ్రీధర్రెడ్డి స్కూల్ కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి అన్నారు. జిల్లా స్థాయిలో ఎస్ఎఫ్ఎస్ఐ ఆధ్వర్యంలో అండ ర్-19 కేటగిరిలో చదరంగం పోటీలు నిర్వహిం చారు. ఈపోటీల్లో బీరం స్కూల్కు చెందిన చం ద్రాయుడు, ఓబుల్ రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు చదు వులో పాటు క్రీడల్లో తర్ఫీదు ఇస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డైరెక్టర్ స్వాతి, శ్రీకాంత్, ప్రిన్సపల్ శ్వేతా, కాలేజీ ప్రిన్సపల్ భాస్కర్ రెడ్డితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-వీరపునాయునిపల్లె : రాష్ట్రంలోని ప్రతి రైతు ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ధ్యేయమని మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి అన్నారు. ఖరీఫ్ 2022కు సంబంధించి సున్నావడ్డీ, పెట్టుబడి రాయితీని విడుదల చేసిన సందర్భంగా మండలంలోని రైతులు సోమవారం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని, మాట్లాడారు. జిల్లాలోనే అత్యధి కంగా వీరపునాయునిపల్లె మండలానికి 2 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. వీరపునాయునిపల్లె మండలంలో 3.142 ఎకరాల్లో ఉల్లి పంటను నష్టపోవడం జరిగిందన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర-గోపవరం : బద్వేలు పట్టణంలోని రాచపూడి నాగభూషణం డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఖాదర్ వలి లక్షణాలను ప్రాథమిక దశలో గుర్తించు విధానాలు, నివారణ చర్యల వంటి వాటిపై అవగాహన కల్పించారు. చర్మంపై చిన్నపాటి మచ్చలు ఏర్పడి, స్పర్శ లేకుండా వైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు. విద్యార్థుల సందేహాలకు సమాధానాలు తెలిపారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చంద్రహాసరెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ శివశంకర్, కళాశాల పరిపాలనాధికారి వెంకట సాయికృష్ణ, ప్రిన్సిపల్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర-దువ్వూరు : మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి సోమవారం ప్రొద్దుటూరులోని తన స్వగృహంలో రక్తదాన పోస్టర్లను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ప్రమాదంలో ఉన్న వారి ప్రాణాలను కాపాడ వచ్చునని తెలిపారు. యువకులు రక్తదానం చేసేందుకు కోరారు. రక్తదానం ముందుకురావాలని చేయడం వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, శివశంకర్రెడ్డి, రాజశేఖర్రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

రూ.ఐదు లక్షలతో పేదలకు ఇల్లు నిర్మించాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఈశ్వరయ్య. జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కమలాపురం : జగనన్న కాలనీలలో నిర్మించనున్న ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య. జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలిపారు. మంగళవారం వారు విలేకరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీలలో పేదవాళ్లకు కేటాయించిన సెంటు స్థలంలో ఇల్లు ఎలా నిర్మించుకుంటారో అర్థం కాలేదు అన్నారు. ముఖ్యమంత్రి బాత్రూంలో నిర్మించుకున్న దానిలో నాలుగో వంతు బాధను ఇచ్చినప్పటికీ పేద పేదలు సంతోషపడతారని ఆయన అన్నారు. ఆయన నివాసంలో జంతువులకు మనుషులకు వారు విశాల భవనం అవసరమని సామాన్య ప్రజలకు కనీసం వారి కుటుంబంలో సభ్యులు ఉండే అంత ఇండ్లు కూడా కట్టించ లేని ముఖ్యమంత్రి మూడు సంవత్సరాల నుంచి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలోని పాలకులు డబ్బులు వసూలు చేసి టిడ్కో ఇల్లు పంపిణీ చేస్తామని చెప్పినప్పటికీ వారు ప్రజలకు ఏమి చేయలేదని తర్వాత కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి టిడ్కో ఇళ్లను ప్రజలకు అందిస్తామని తెలిపిన జగన్ ప్రభుత్వం కూడా ప్రకటనకే పరిమితమయ్యాయని ప్రజలను పట్టించుకోవడంలేదని తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేసిన వారిలో బిజెపి వైసిపి కాకుండా నిలిచిందన్నారు. అఖిలపక్షం పార్టీలను ఏకతాటిపై తెచ్చి ఈ పోరులో ప్రభుత్వాన్ని వ్యతిరేకం పోరాటానికి తాము అందరిని ఆహ్వానిస్తున్నామని అలాగే జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించుకొని వారు ఇళ్ల స్థలాలు రానివారు భారీ ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఆర్థికాభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర-ఖాజీపేట : మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడమే ప్రభుత్వం లక్ష్య మని, అందులో భాగంగా ఖాజీపేటలో తొలి మహిళామార్టు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. ఖాజీపేటలో డ్వాక్రా గ్రూపు సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన మహిళామార్టును జిల్లా కలెక్టర్ విజయరామ రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ, ఎంపీపీ అబుబకర్ సిద్ధిక్, ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్రెడ్డి జిల్లా కోఆప్షన్ సభ్యుడు కరీముల్లా మహిళా మార్టులోని వస్తువు లను పరిశీలించారు. ధరల గురించి అడిగి తెలుసుకున్నారు. బయట మార్కెట్ కంటే తక్కువ ధరకే వస్తువులు లభిస్తాయని డ్వాక్రా సభ్యులు ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖాజీపేట మండలంలో 1146 డ్వాక్రా గ్రూపులు ఉన్నాయని ప్రతి గ్రూపులో 10 మంది సభ్యులు ఉంటారని ప్రతి సభ్యురాలు రూ.300లు డబ్బులు చెల్లించి సుమారు రూ.27లక్షలతో మార్టు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

నష్టపోయిన వారి పత్రాల పరిశీలన

విశాలాంధ్ర-సింహాద్రిపురం : మండల పరిధిలోని పైడి పాలెం రిజర్వాయర్ కింద పైడిపాలెం, కుమ్మరాంపల్లె గ్రామాలలో ఇళ్లు, భూములు నష్టపోయిన బాధితుల రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, ఓటరు కార్డులతో పాటు బ్యాంకు పాసు పుస్తకాలను అధికారులు పరిశీలించారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మహబూబ్ బాష వారి పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన వారికి ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ 2016 సెప్టెంబర్ 30న కుటుంబా నికి కటాఫ్ తేదీగా నిర్ణయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఐ షేక్షావలి, ఏఎస్ఓ దేవప్రసాద్, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఈ క్రాప్, ఈకేవైసీ పత్రాలను అందించండి

విశాలాంధ్ర-సింహాద్రిపురం : మండలంలో రైతులు తమ పంటలకు ఈ-క్రాప్, ఈకేవైసీ చేయించుకున్న నమోదు పత్రాలను వారికి ఇవ్వాలని వ్యవసా యాధికారి శివమోహన్రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని బలపనూరు, హిమకుంట్ల, అంకాలమ్మగూడూరు గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పీఎం కిసాన్, ఈకేవైసీ చేసిన రైతులకు, ఈ-క్రాప్ బుకింగ్ చేయించుకున్న రైతులకు సమాచార పత్రాలను ఇవ్వాలన్నారు. కార్యక్ర మంలో ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారం పంపిణీ

విశాలాంధ్ర-వల్లూరు : ఈశ్వర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 6 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు సర్పంచ్ తాడిగొట్ల శ్రీనివాసులు రెడ్డి పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శివరామిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు , మధుసూదన్ రెడ్డి, జి.విశ్వనాథరెడ్డి , సునీల్ ,ఏఎన్ఎం , ఆశా వర్కర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - కొండాపురం : కడప జిల్లాలోని జమ్మల మడుగు నియోజకవర్గంలో ప్రారంభం చేసిన స్టీల్ ఫ్యాక్టరీ పనులు పునాది రాళ్ళకే పరిమి తం అయ్యాయని, వెంటనే పనులు ప్రారంభం చేయాలని స్టీల్ ఫ్యాక్టరీ సమీపంలోని కన్యతీర్థం నుండి కలెక్టరేట్ వరకు డిసెంబర్ 9 నుండి 13 వరకు 4 రోజులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఓబులేసు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య ఆధ్వర్యంలో చేపట్టే పాదయాత్ర ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మండల ఆధాక్షురాలు తారాదేవి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశం లో ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, ఉపాధక్షురాలు జయమ్మ, రాధ, వరలక్ష్మి, భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ వ్యవస్థాపకులు డాక్టర్ గీత, థామస్ రెడ్డి చిత్తా దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధి జి. శ్రీకాంత్ రెడ్డి కలసపాడు మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలైన ముద్దంవారి పల్లె, పిడుగుపల్లె, బలిజపల్లె, అక్కి సిద్దు పల్లె, లింగారెడ్డి పల్లె, నల్లగొండ పల్లె, నరవ, కరణం వారి పల్లె, హృదయ పేట, పుల్లారెడ్డి పల్లె, రాజుపాలెం, మల్లువారిపల్లె, బ్రాహ్మణపల్లె, దూలం వారి పల్లె, తెల్లపాడు మరియు సెయింట్ ఆంటోనీస్ స్కూల్లలో చదువుతున్న బాల బాలికలు 8 35 మందికి 2500 నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాల ల్లో చదువుతున్న పేద పిల్లలు చదువులో రాణించాలంటే ఇలాంటి ప్రోత్సాహకాలను అందించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఓట్లకు తప్ప అభివృద్ధికి మేము పనికిరామా

విశాలాంధ్ర-చెన్నూరు : మేము ఓట్లకు తప్ప అభివృద్ధికి పనికిరామా అంటూ మండల శాలివాహనులు ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాలివాహన సంఘం కమిటీని శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ ఆధ్వర్యంలో మండల టీడీపీ అధ్యక్షుడు కల్లూరి విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన కమిటీని ఎన్నుకున్నారు. మండల శాలివాహన సంఘం కమిటీ అధ్యక్షునిగా సుంకేసుల శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా ఎస్.సుబ్బరామ్, ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో కుమ్మరులకు అండగా ఉంటానని వారికి ఏ సమస్య వచ్చినా ఎప్పుడు పిలిచినా అందుబాటులో ఉండి వారి వెంట నడుస్తానన్నారు. అలాగే మా నాయకుడు పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మండలంలో టీడీపీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో శాలివాహనులు నాగభూషణం, మల్లేష్, నిత్యపూజయ్య, సుబ్బరాయుడు, సుప్రజ, శాలివాహనులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు మూడు ఎకరాలు సాగు భూమి ఇవ్వాలి

విశాలాంధ్ర-కలసపాడు : సిపిఐ కలసపాడు మండల సమితి 1999 నుండి భూమి పోరాటాలు ఈనాటికీ చేస్తూనే ఉన్నాం కలసపాడు మండల పరిధిలో అర్హులైన పేదలను సమీకరించి ధర్నాలు వినతి పత్రాలు రూపంలో కొనసాగుతూనే ఉన్నాయి. జరగబోయే ఎనిమిదో విడత అసైన్మెంట్ లో అర్హులైన పేదలకు మూడు ఎకరాల సాగునీవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి కే జాకోబ్ డిప్యూటీ తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తూ ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి నారాయణ డిహెచ్ పి ఎస్ చిన్నప్ప పవన నిర్మాణ కార్మిక సంఘం పేరయ్య ఇన్సాఫ్ నాయకులు బాష ఏఐటీయూసీ నాయకు లు వెంకటేశ్వర్లు మోషే పాల్గొన్నారు. అర్హులైన పేదలకు వ్యవసాయ భూమి పట్టాలు ఇవ్వకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.

రైల్వే జీఎంకు సీపీఐ వినతి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప-బెంగళూరు రైల్వే మార్గానికి నిధులు కేటాయించి పరిపూర్తి చేయాలని స్థానికంగా వున్న రైల్వే సమస్యలను పరిష్కరించాలని సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ కోరారు. మంగళవారం కడప రైల్వేస్టేషన్ కు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కు సిపిఐ నాయకులు వినపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ వద్ద నిలిపే ఆటోలకు అనుమతి కోసం ఆరు నెలలకు ఒక్కో ఆటో కు 2,200 రూపాయలు రైల్వే శాఖ వసూలు చేయడం దారుణమన్నారు. స్టేషన్లో ఒకవైపు ఒక లిఫ్ట్ మాత్రమే ఉండడం వల్ల వయసు మళ్ళిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మూడవ ప్లాట్ ఫారంలో లిఫ్టని ఏర్పాటు చేయాలన్నారు. సామాన్య ప్రయాణికుల సౌకర్యార్థం ఉచితంగా మినరల్ వాటర్ సదుపాయం కల్పించాలన్నారు. ఏడాది కాలంగా రైల్వే శుభం కళ్యాణ మండపం మూతపడి ఉందని, వెంటనే మరమ్మతులు చేపించి వాడుకులేక తేవాలన్నారు. భాకరాపేట రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కి అనుమతులు ఇచ్చినంత వరకు అక్కడ నీళ్లు నిలవకుండా రైల్వే శాఖనే మెయింటైన్ చేయాలన్నారు. మేరీ నగర్- బాబా నగర్ ల మధ్య రైల్వే లైన్ కింద ఉన్న తూము గుండా ప్రజల రాకపోకలకు తగు అనువైన రోడ్డు నిర్మాణానికి అనుమతించాలన్నారు. బుగ్గ వంక ఆనుకొని ఉన్న రైల్వే బ్రిడ్జి వద్ద రైల్వే అండర్ గ్రౌండ్ రహదారి ఏర్పాటు చేయాలన్నారు.ఏళ్ల తరబడి నత్తనడకన సాగుతున్న కడప-బెంగళూరు రైల్వే మార్గానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి సత్వరమే రైల్వే లైన్ ను పరిపూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైల్వే జీఎంను కలిసిన వారిలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి యు.మద్దిలేటి, నగర కార్యవర్గ సభ్యులు పి.మల్లికార్జున,వి. భాగ్యలక్ష్మి ,ఏ.నారాయణ తదితరులున్నారు.

హాస్టల్ విద్యార్థులు బెడ్ షీట్లు పంపిణీ

విశాలాంధ్ర-సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటం ప్రభుత్వ బి.సి. బాలుర, బాలికల వసతి గృహాలోని విద్యార్థినీ, విద్యార్థులకు సోమవారం బెడ్ షీట్లు, జంకాణాలు, ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేసినట్లు ఏబీసీడబ్ల్యూ జ్యోతి తెలిపారు. ప్రభుత్వ బి.సి. బాలికల వసతి గృహంలో 45 మంది విద్యార్థినీలు, బి.సి. బాలుర వసతి గృహంలో 42 మంది విద్యార్థులకు ప్రభుత్వం నుంచి మంజూరైన బెడ్ షీట్లు, జంకాణాలు, ప్లేట్లు, గ్లాసులను సంబంధిత వసతి గృహ సంక్షేమ అధికారుల సమక్షంలో 87 మంది విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చెయ్యడం జరిగిందన్నారు. అలాగే హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం అందించే భోజనం కూడా వారు పరిశీలించి చాలా రుచిగా ఉన్నదని సంతోషం వ్యక్తం చేశారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు లక్ష్మీదేవి, నాయక్‌లు పాల్గొన్నారు.

రైల్వే జీఎంకు సమస్యలపై కాంగ్రెస్ వినతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప బెంగళూరు రైలు మార్గం వెంటనే పూర్తి చేయాలని రైల్వే జీఎంను కడప రైల్వే స్టేషన్లో కాంగ్రెస్ నేతలు కలిశారు. కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం కడప రైల్వే స్టేషన్లో సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2006లో కడప బెంగళూరు బ్రాడ్ గేజ్ లైను శాంక్షన్ అయింది అని 268 కిలోమీటర్లకు గాను ఇప్పటి వరకు కేవలం 21.3 కిలోమీటర్లు పూర్తి అయిందని, ప్రధాని నరేంద్ర మోడీ గత ఎనిమిదిన్నర సంవత్సరాలలో కడప బెంగళూరు మార్గం కోసం నిధులు వెచ్చించలేదని, వెంటనే ఈ మార్గాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కొండాపురంలో అన్ని రైలను ఆపాలని మరో డిమాండ్ చేశారు. కడప రైల్వే స్టేషన్లో మూడవ ప్లాట్ ఫారంలో లిఫ్టును ఏర్పాటు చేయాలన్నారు. ఎర్రగుంటలో ఫోటోవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. జిఎం ను కలిసిన వారిలో కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాస రావు, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, బీసీ సెల్ జిల్లా చైర్మన్ నూకల చిన్న కులాయప్ప, పాలగిరి శివ, లోకేశ్వరి, గౌరీ, సుశీల్ కుమార్, ఆనంద్, అఖిల్, సుశాంత్ పాల్గొన్నారు.

ఐఎంఏ నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్థానిక మద్రాస్ రోడ్ లోని ఐఎంఏ హాల్ కడప నందు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. 2022 -23 నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఐఎంఎ అధ్యక్షునిగా చెవి, ముక్కు, గొంతు నిపుణులు డాక్టర్ ఎస్ ఏ ఎస్ ఫరూక్, కార్యదర్శిగా శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ వినయ్, ఆర్థిక కార్యదర్శిగా ఫిజీషియన్ డాక్టర్ అవ్వారు అర్జున్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారిగా డాక్టర్ గౌస్ పీర్ వ్యవహరించారు. ఐఎంఏ ఉపాధ్యక్షులుగా డాక్టర్ సి ఓబుల్ రెడ్డి, డాక్టర్ వెంకట శివ, డాక్టర్ ఉమాదేవి, సహాయ కార్యదర్శులుగా డాక్టర్ జహంగీర్ భాష, డాక్టర్ విజయ్ కిషోర్ రెడ్డి, డాక్టర్ ప్రమోద్, కేంద్ర కమిటీ సభ్యులుగా డాక్టర్ ఎం గంగాధర్ రెడ్డి, డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, డాక్టర్ జనార్దన, రాష్ట్ర కమిటీ సభ్యులుగా డాక్టర్ కే ఓబుల్ రెడ్డి, డాక్టర్ కులదీప్, డాక్టర్ పి కళావతి, ఐఎంఏ ఎఫ్పిఎస్ కార్యదర్శిగా డాక్టర్ గురవయ్యల, రాష్ట్ర కార్యవర్గ సమితి సభ్యులుగా డాక్టర్ నాగేంద్ర ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ పి కళావతి డాక్టర్ ఎన్ కిరణ్, డాక్టర్ నాగార్జున, డాక్టర్ సుధాకర్ రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ గౌస్ పీర్, డాక్టర్ గిరిధర్, డాక్టర్ రామ్ గోపాల్, డాక్టర్ సర్వేశ్వర రెడ్డిలు ఏకగ్రీవంగా నియమితులయ్యారు.

ముస్లిం మైనార్టీల వ్యతిరేకి సీఎం జగన్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీ సోదరులకు తీవ్ర అన్యాయం చేశాడని వారికి రంజాన్ తోఫా, దుల్హన్ పథకం అని చెప్పి ముస్లిం మైనార్టీలను నట్టేట ముంచారని రాజంపేట టీడీపీ అసెంబ్లీ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు వీరభద్రుడు అన్నారు. మంగళవారం విశాలాంధ్రతో మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చి 42నెలలు కావస్తున్నా ఇంతవరకు ఏ పేద ముస్లిం మైనార్టీలకు కూడా ఎలాంటి సాయం అందించలేదన్నారు. ఇలాంటి దుర్మార్గ పాలన ఎప్పుడు చూడలేదన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ముస్లిం మైనార్టీలకు రంజాన్ కానుక, దుల్హన్ పథకం కింద పేద ముస్లింలకు రూ.50వేలు ఇచ్చేవారని ఇలాంటి పథకాన్ని సీఎం జగన్ పాదయాత్రలో వాగ్దానం చేసి రూ.లక్ష ఇస్తానని చెప్పి ఇంతవరకు ఎవరికీ నయాపైసా ఇవ్వకుండా ఆంక్షలు పెట్టారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. గతంలో ప్రభుత్వాలు ముస్లిం మైనార్టీ కార్పొరేషన్‌లో నిధులు ఉండేవని ఇప్పటి ముఖ్యమంత్రి ఆ నిధులను డైవర్ట్ చేసి ఇతర పథకాలకు పక్కదోవ పట్టిస్తున్నాడని ఇలాంటి పద్ధతి మంచిది కాదన్నారు. ఇప్పటికైనా సీఎం వైఎస్ జగన్ ముస్లిం సోదరులను ఆదుకోవాలని లేనిపక్షంలో రాబోవు రోజుల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెప్పి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును సీఎంగా రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా బత్యాల చెంగల్ రాయుడును గెలిపించి జెండా ఎగురవేస్తామన్నారు.

రైల్వే జీఎంకు టీడీపీ వినతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని సెంటర్లో సెంట్రల్ రైల్వే స్టేషన్ నందు సౌత్ రైల్వే జోన్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌కి వినతి పత్రం ఇచ్చిన అనంతరము తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వివిఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ తిరుపతి నుంచి అనేక ప్రత్యేక రైళ్లు వివిధ ప్రాంతాలకు వారానికి ఒక రోజు కాకుండా ప్రతిరోజు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని అమీర్ బాబు వారిని కోరారు. అనంతరం సౌత్ జోన్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ స్పందిస్తూ తప్పకుండా తగిన న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు సానపు రెడ్డి శివకొండ రెడ్డి, పార్లమెంటు అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయ కుమార్, రాష్ట్ర నాయకులు సానపు రెడ్డి రవి శంకర్ రెడ్డి, కొమ్మలపాటి సుబ్బరాయుడు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర -మదనపల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న విద్యా దీవెన నాలుగో విడత కార్యక్రమానికి నేడు విచ్చేయుచున్న సందర్భంగా కలెక్టర్ గిరీష ఎస్పీ హర్షవర్ధన్ జిల్లా జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీ ఆధ్వర్యంలో మంగళవారం పరిశీలించారు. ఎలిఫార్డ్ నుంచి సభా వేదిక వరకు రన్వే నిర్వహించారు అనంతరం సభా వేదిక ట్రాఫిక్ నియంత్రణ పై అధికారులతో చర్చించారు. సభకు వస్తున్న విద్యార్థుల ఏర్పాట్లపై అధికారుల అప్రమత్తంగా ఉండాలని అలాగే ప్రజలకు ఏర్పాటుచేసిన సౌకర్యాలను వినియోగించుకో విధంగా అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు. పోలీసులు ఇప్పటికే మదనపల్లి పరిసర ప్రాంతాలలో పకడ్బందీగా తనిఖీ నిర్వహించారు. హెలిపాడ్ వద్ద ఎమ్మెల్యే నవాజ్ బాష ఏర్పాట్లపై అధికారుల తో చర్చించారు. బుధవారం ఉదయం నుంచి మదనపల్లికి సీఎం పర్యటన భాగంగా పెద్ద ఎత్తున జన సమీకరణ పై ట్రాఫిక్ నియంత్రణను అనుసరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-చిన్నమండెం : మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో అండర్19 సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ జిల్లాస్థాయి ఎంపికలు జరిగినట్లు ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు. ఈ ఎంపికలకు జిల్లా నలుమూలల నుంచి దాదాపు వంద మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పురుషోత్తం మాట్లాడుతూ పిల్లలు విద్యతో పాటు క్రీడల్లోను రాణించి పాఠశాలకు రాష్ట్రానికి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అండర్19 అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ విజయప్రసాద్‌రెడ్డి, పీడీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూమిపూజలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పుల్లంపేట: మండలంలోని రామాపురం పంచాయతీలోని వైఎస్సార్ ఎస్టీ కాలనీలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ఆర్థిక సహ కారంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీతారాముల దేవాలయానికి నిర్మిస్తున్న సోమవారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, ఎంపీపీ ముద్దా బాబుల్రెడ్డి భూమిపూజ చేశారు. వైఎస్సార్సీపీ నాయకులు దార్ల రామనాథం, లక్ష్మీ నారాయణ నాయక్, పెంచల నాయుడు, శ్రీనివా సుల చౌదరి, బాబునాయుడు, దినేష్నాయక్, శేషాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి భేషరుతుగా క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర -గుర్రంకొండ: అవసరమైతే కాళ్లు పట్టుకునే నేర్పు ఉండాలంటూ ఉద్యోగ సంఘాలతో మంత్రి బొత్స సత్య నారాయణ మాట్లాడిన వ్యాఖ్యలు సరికాదని, ఆయన యావన్మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని సర్వేపల్లి రాధాకృష్ణన్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంత్రి బొత్స సత్యనారాయణ ఉద్యోగులను కించపరుస్తూ అనైతిక వ్యాఖ్యలు చేయడం ఆయన స్థాయికి తగదన్నారు. బొత్స సత్యనారాయణ ప్రతిపక్ష పార్టీలో ఉన్నప్పుడు కూడా ఇదే పద్ధతే అనుసరించాలని ఉద్యోగులకు చెబుతాడా అని నాగేశ్వరరావు సూటిగా ప్రశ్నించారు.

వింత వ్యాధితో ఆవు మృతి

విశాలాంధ్ర - రామాపురం : మండలంలోని సరస్వతి పల్లె దళితవాడలో సోమవారం తెల్లవారుజామున వింత వ్యాధులు ఆవు మృతి చెందినట్లు ఆవు యజమాని చిర నాగులయ్య తెలిపారు. మూడు సంవత్సరాల క్రితం ఒంగోలు జాతికి చెందిన రెండు దూడలను తీసుకొని బిడ్డలు లాగా పెంచుకున్నానని అందులో ఒకదానికి ఒళ్లంతా దద్దు లాగా శరీరం పెరగడం ఒక కాలు పూర్తిగా వాచి పోయి నెల రోజులు పాటు ఎంత ప్రయ త్నించిన ఆవును బ్రతికించుకోలేక పోయానని వాపోయా రు. ఇటీవలనే రెండు ఆవులను లక్ష రూపాయల ధరకు అడిగిన ఇవ్వలేదని ఇంటి బిడ్డల్లాగా పెంచుకున్నారని ఏమి రోగము కానీ ఆవును బ్రతికించలేకపోయాను తెలిపారు.

వెలుగు పొదుపు సంఘాలలో అక్రమాలు అరికడతాం:ఏపియం

విశాలాంధ్ర-కెవిపల్లి:-మండలంలోని వైయస్ఆర్ క్రాంతిపథకం ఏర్పడి ఇప్పటికి దాదాపు 21సంవత్సరము ఆయింది. వెలుగు ఆశయం ప్రతిమహిళా తన కుటుంములో ఏకష్టములోను ఆదుకుంటుందనే ఆశ,దారిద్ర్యంపెదరికం, వున్నకుటుంబాలను అనేక సమస్యలు తీరు తాయనేది సత్యం, మంగళవారం వెలుగు కార్యలయములో మంగళవారం, ఏపియం, విలేకరులతో వివరిస్తూ ఏసంఘంలో కాని, విఓలోకాని, పొదుపులో కాని ఆక్రమాలు జరిగాయని మాకు తెలిస్తే వేంటనే చర్యలు తీసుకొంటామని, కెవిపల్లి గ్రామ పంచాయితిలలో చాల ఆక్రమాలు జరుగగుతున్నాయని మావరకు రాకుండా సరిచేసుకొని సంఘాలను బలోపేతం చేయుటకు అందరు ప్రయత్నించాలని సిబ్బందికి హేచ్చరించారు. 2018వ సంవత్సరము నుండి ఇప్పటీ వరకు సంఘంవారికి తేలియకుండా పొదుపు పుస్తఅకాలూ రాయడం జరుగుతున్నాయని వేంటనేసరిచేసుకోవాలనితెలిపారు.

1న జిల్లా స్థాయి బాలల సైన్సు కాంగ్రెస్ పోటీలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఏపీ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి (ఏపీకాస్ట్) ల, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో 30వ జాతీయ బాలల సైన్సు కాంగ్రెస్ జిల్లాస్థాయి పోటీలు రాయచోటి డైట్ గవర్నమెంట్ హైస్కూల్ లో డిసెంబర్ 1వ తేదీన జరుగుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి తెలిపారు. "ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం పర్యావరణ వ్యవస్థను అర్థం చేసుకోవ డం" అనే అంశంపై రిజిస్టర్ చేసుకొన్న విద్యార్థులు వారి ప్రాజెక్ట్ రికార్డ్, లాగ్ బుక్, సర్వే బుక్, 4 చార్టులతో రావాలని సూచించారు. ఒక ప్రాజెక్ట్ కు ఒక గైడ్ టీచర్, ఒక విద్యార్థి మాత్రమే హాజరవ్వాలని, మరిన్ని వివరాలకు ఏపీకాస్ట్ జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ రవీంద్రరెడ్డి, నెంబర్ 9705488280 సంప్రదించాలని తెలిపారు.

సంక్షేమ పథకాల రారాజు సీఎం జగన్: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంక్షేమ పథకాల రారాజు సీఎం జగన్ అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి మున్సిపల్ పరిధిలోని బోస్ నగర్ 2 వ సచివాలయం,24 వ వార్డులోని ఉదయం 7 గంటలకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోస్ట్ ఆఫీసు వీధులు, షిర్డీ సాయి మహిళా డిగ్రీ కళాశాల వెనుక వీధులు, సరస్వతి వీధి,పూజారి బండ స్ట్రీట్,వినాయక వీధి,ఉర్దూ స్కూల్ వీధి, ఖయ్యూం మసీదు వీధులలో నిర్వహించిన గడప గడప కు మన ప్రభుత్వంనకు విశేష స్పందన లభించింది.శ్రీకాంత్ రెడ్డి కి ఇంటింటికి,గడప గడప తొక్కుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, ప్రజా సమస్యలపై ఆరా తీస్తూ, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మమేకమయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ ఫలాల కాంతులు వెదజల్లుతు న్నాయన్నారు.అర్హతే ఆధారంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందిస్తున్నారన్నారు. అనంతరం పారిశుధ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని అధికారులును శ్రీకాంత్ రెడ్డి ఆదేశించారు.డ్రైనేజీలలో పూర్తి స్థాయిలో మురుగును తొలగించాలని, తరచూ బ్లీచింగ్, సున్నాలును చల్లాలన్నారు. ఇంటింటికీ చెత్తసేకరణపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. అనం తరం పట్టణ పేదల కోసం నారా యణరెడ్డి గారిపల్లె లే అవుట్ లో మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలలో వేగం పెంచాలని సచివాలయ అధికారులకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సూచించారు. ఇళ్ల నిర్మాణాలలో లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులలో ఎటువంటి అవినీతి కి పాల్పడ కూడదని, త్వరితగతిన బిల్లులు చెల్లింపులు ,మెటీరియల్స్ ఇవ్వాలని ఆదేశించారు.అర్హత ఉండి ఇల్లు రానివారికి వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, పి ఆర్ టి యు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు శ్రీనివాసరాజు, జానం రవీంద్ర యాదవ్, షిరిడీ సాయి మహిళ డిగ్రీ కళాశాల డైరెక్టర్ మనోజ్ రెడ్డి,మదన మోహన్ రెడ్డి,హబీబుల్లా ఖాన్, బేపారి మహమ్మద్ ఖాన్,జిన్నా షరీఫ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్ , కొలిమి ఛాన్ బాష, జాకీర్, ఫయాజ్ అహమ్మద్, కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, రౌనక్, రియాజ్, సుగవాసి శ్యామ్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, అన్నాసలీం, అల్తాఫ్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, మాజీ బిసి కార్పోరేషన్ డైరెక్టర్ మల్లూరు రెడ్డివరప్రసాద్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయభాస్కర్, కో ఆప్షన్ సభ్యులు ఆయ్యవారు రెడ్డి,ఆసీఫ్ అలీఖాన్, ఆర్ఫ్ శంకర్, విద్యార్థి సంఘ నాయకులు కాలేష, వినయ్, కొత్తపల్లె ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - మదనపల్లె : పరదాల మాటున, బ్యారికెడ్ల మధ్యలో ఖర్మ జగన్మోహన్ రెడ్డికి ఎందుకని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ ప్రశ్నించారు. మంగళ వారం నిమ్మనపల్లె సర్కిల్ నందు ఆర్.జే.వెంకటేష్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్రపటా నికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మదనపల్లెకు విచ్చేయుచున్న సందర్భంగా బీటీ కళాశాల గోడపై ఉన్న ఎన్టీఆర్ ఫోటోకు నల్లరంగు వేయడం హేయమైన చర్యఅన్నారు. దానికి నిరసనగా తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ధర్నా చేయాలని నిర్ణయిస్తే అది తెలిసిన అధికారులు, వైసిపి వారు రాత్రికి రాత్రే తిరిగి ఎన్టీఆర్ చిత్రం గీయడం జరిగిందన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి మదనపల్లె ఎందుకు వస్తున్నారని ప్రశ్నించారు. ఫీజు రీయం బర్స్ మెంట్‌కు పేరు మార్చి బటన్ నొక్కుడు కార్యక్రమం చేస్తున్నారని విమర్శించారు. ఎలాగు వస్తున్నావు కనీసం మదనపల్లె అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కత్తి లక్షుమన్న,నవీన్ చౌదరి,పఠాన్ ఖాదర్ ఖాన్,విజయమ్మ,అరుణ్ తేజ్, ప్రణయ్ రాయల్ పాల్గొన్నారు.

సమావేశం విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు

విశాలాంధ్ర సుండుపల్లె : రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సుండుపల్లెలో మిన్నమరెడ్డి గంగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలను తెలియజేసినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఎన్నారై అధ్యక్షుడు కొమ్మూరి మల్లికార్జున రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెడ్డి కమ్యూనిటీలో పేదలను ఆదుకునేందుకు ఎంతో ప్రతిష్టాత్మకం గా ఈ సంఘాన్ని ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సంఘం నుండి 20 శాతం నగదును ఇతర కమ్యూనిటీలోని నిరుపేదలకు అందజేయాలనే నిర్ణయం ఎంతో గొప్పదని తెలియజేశారు. ఈ సమావేశానికి తరలి వచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కార్యదర్శులు డ్యూటీ అంటే నిర్లక్ష్యమా

విశాలాంధ్ర -రామసముద్రం: పంచాయతీ కార్యదర్శులు డ్యూటీ అంటే ఇంత నిర్లక్ష్యమా అంటూ ఎంపీపీ డాక్టర్ బియ్యం కుసుమకుమారి ఎంపీడీవో సురేష్ బాబు ఆగ్ర హం వ్యక్తం చేశారు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ముందుగానే సమాచారం అందించినట్లు తెలిపారు మదనపల్లె పట్టణంలో 30 బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యక్రమంలో ఉండడంతో కార్య క్రమంజయప్రదం చేసేందుకు సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి రామసముద్రం పంచాయతీ కార్యదర్శి విద్యావతి కాపల్లికార్యదర్శి షబీనా ఎలా నెల్లూరు పంచాయతీ కార్యదర్శి అలివేలు నిర్లక్ష్యంగా వ్యవహరించారని మండిపడ్డారు ఎంపీపీ కుసుమపువారి మాట్లాడుతూ సాక్షాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్నారని తెలిసినా ఇంత నిర్లక్ష్యంగా విధులు నిర్వహణలో వ్యవహరించడంపై మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు ప్రతి ఒక్క కార్యదర్శి ఉద్యోగులు ముఖ్యమంత్రి సభ విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు.

మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని పాటూరు పంచాయితీలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నందలూరు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు జడ్జ్ కె.లతా మంగళవారం విద్యార్థులకు మాదకద్రవ్యా లపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి వారి భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, మాదక ద్రవ్యాలను సేవిస్తూ నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చిన్నతనం నుండి వినయం , విధేయత కలిగి ఉండాలని తెలియజేశారు. మాదకద్రవ్య రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల వారి ఆరోగ్యం కూడా పాడుతుందని, మాదకద్రవ్యాలను సేవించడం చట్టరీత్యా నేరమని అన్నారు. మాదకద్రవ్యాలు పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తుందని, ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రమశిక్షణ కలిగి ఉండాలని తెలియజేశారు. బాల్య వివాహం ఒప్పుకోకూడదని, ప్రతి ఒక్కరు చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకొని తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తేవాలని తెలియజేశారు. న్యాయ సేవలు అందరికీ అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. అనంతరం మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాష్టార్, స్కూల్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల లక్ష్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులను ఉత్తమ క్రమశిక్షణ విద్యార్థు లుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల ప్రధాన లక్ష్యం అని ఉత్తమ ఉపాధ్యాయులు వెపరాల ఎబినెజర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లెర్నింగ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాం ప్రారంభించామన్నారు. 6,7,8 తరగతులకు చెప్పిన అభ్యసనంపై మరుసటి రోజు విద్యార్థులను అడిగి చైతన్యవంతులుగా చేయడం జరుగుతుం దన్నారు. బడి మానేసిన వారిని అందరిని బడికి రప్పించి ఖాళీలను భర్తీ చేస్తున్నామన్నారు. ప్రధానోపాధ్యా యులు చంగల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ బృహత్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. రిసోర్స్ పర్సన్ రచన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

నిరుపేద ఇంట వికసించిన విద్యాకుసుమం

మెడిసిన్‌లో సత్తాచాటిన విద్యార్థి

విశాలాంధ్ర - రామసముద్రం : నిరుపేద ఇంట విద్యాకుసుమం వికసించి, మెడిసిన్ లో సీటు సాధించి తన సత్తా చాటాడు.అన్నమయ్య జిల్లా, రామసముద్రం మండలం,మాలేనత్తం పంచాయతీ,మూగవ్రపల్లె గ్రామానికి చెందిన కృష్ణ,కృష్ణవేణిల కుమారుడు గాంధీ గడచిన జూలైలో నేషనల్ ఎంట్రన్స్ ఎలిజిబులిటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడు. ఇందులో 720 మార్కులకుగాను 404 మార్కులు సాధించి ఎంబిబి ఎస్ లో ఉచితంగా ప్రవేశానికి అర్హత సాధించా డు. వైజాగ్ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ చదివేందుకు అర్హత పొందాడు గాంధీ. తల్లిదండ్రులు యానిమేటర్స్ గా చిరు ఉద్యోగం చేస్తున్నారు. తమ కుమారుడు ఎంబిబిఎస్ నందు సీటు సాధించడంపై ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఒక మారు మూల గ్రామంలో విద్యార్థి మెడిసిన్ సాధించడం చాలా గొప్ప విషయమని స్థానికులు చెబుతున్నారు.గాంధీ ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు మండలంలోని దిన్నెపల్లి వద్ద ఉన్న ఆదర్శ పాఠశాలలో విద్యను అభ్యసించాడు. పేదకుటుంబంలో పుట్టిన తాను పేదలకు మెరుగైన వైద్యం అందించాలని సంకల్పంతో మెడిసిన్ ఎంపిక చేసుకున్నట్లు వెల్లడించారు.

ప్రతి ఒక్కరికీ సాయం చేసే మనిషి అమీర్ : మైనుద్దీన్

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని టంగుటూరు పంచాయితీ సర్పంచ్ మైనుద్దీన్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శిగా ఎన్నికైన సయ్యద్ అమీర్‌ని ముస్లిం యూత్ శాలువాతో సత్కరించారు. టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్ మాట్లాడు తూ ముస్లింలకే కాకుండా ఎవరికి ఏ సమస్య వున్నా తక్షణమే స్పందించి, సహాయపడే మనిషి సయ్యద్ అమీర్ అని కొనియాడారు. భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో ఉన్నత పదవులు అలంకరి చాలని, తనకు ఈ పదవి రావటానికి కృషి చేసిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి, నందలూరు ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం యువత తాజుద్దీన్, తోఫీద్, ఆలి, యోను, బాబ్జి, సిద్దిక్స్, నాగార్జున, నవీన్ పాల్గొన్నారు.

మనిషికి పునర్జన్మ నిచ్చేది రక్తదానం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: అన్ని దానాలలో కన్నా రక్తదానం గొప్పది మనిషికి తిరిగి పునర్జన్మ ప్రసాదించేది రక్తమే అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీలత పేర్కొన్నారు. మంగళవారం కె.బుడుగుంటపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీకళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తదానం జీవితాంతం తృప్తిమిస్తుందన్నారు. రక్తదానం చేయడం వలన నిండు ప్రాణాలను కాపాడిన వారవుతారన్నారు. మనిషికి కళ్ళు ఎంత ప్రయోజనమో అంతకంటే ప్రధానమైన ది రక్తమన్నారు. కోడూరు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ కృష్ణచైతన్య మాట్లాడుతూ రక్తం తయారు చేసేది కాదన్నారు.దాతల ద్వారా మాత్రమే దొరుకుతుందన్నారు. రక్తదానం చేసిన వారికి హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు అధ్వర్యంలో మేనేజర్ కార్తిక్ పండ్లు, జ్యూస్ అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.కడప రిమ్స్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ ఇంచార్జి డాక్టర్ ఎం.ప్రవీణ్,జిహెచ్ హాస్పిటల్ డాక్టర్ సయ్యద్ అహ్మద్, కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ.ప్రేమలత, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.సుబ్రమణ్యంరాజు, డాక్టర్ మోషే అధ్యాపకుల బృందం, విద్యార్థులు రక్తదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు

కావాలిపల్లె ఘటనపై స్పందించిన నల్లారి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలం కావల పల్లిలో సుదీర్ఘ కాలంగా అన్నదమ్ముల మధ్య గొడవలు ఉద్రిక్తత కు దారితీస్తూఇటీవల కావలపల్లి లోని మల్లికార్జున నాయుడునిపై కాల్పులుజరిపినఘటన పాఠకులకు తెలిసిందే. ఈనేపథ్యంలో పీలేరునియోజకవర్గటిడిపి ఇన్చార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు లోని సబ్ జైల్లో ఉన్న టీడీపీ కార్యకర్త గిరినాయుడిని పరామర్శించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలు,పదవులు శాశ్వతం కాదని సుదీర్ఘ కాలంగా అన్నదమ్ముల మధ్య జరుగుతున్న గొడవలలో అనవసరంగా వైసిపి రాద్ధాంతం చేసి అక్రమ కేసులను బనాయించి జైలుకు పంపడం సమంజసం కాదని అన్నారు. రానున్న ఎన్నికలలోటిడిపి సత్తా చాటి అధికారంలోకి రావడం ఖాయమని అలాగే ఇలాంటి సంఘటనలపై వడ్డీతో సహా వసూలు చేసుకుంటూ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోటపల్లి బాబు రెడ్డి, యల్లెల్ల రెడ్డెప్ప రెడ్డి, స్పోర్ట్స్ మల్లీ నల్లారి రియాజ్, లక్ష్మీ కర, వసంతాల రాజా,వరంపాటి రెడ్డెప్ప రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

రైలు కిందపడి విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర-పీలేరు: రైలు ప్రమాదంలో మృతి చెందింది విద్యార్థి అని తేలింది. గుంతకల్ రైల్వే పోలీసుల కథనం మేరకు వివరాలు.. మండలంలోని కాకులారం పంచాయతీ కోళ్లఫారం గ్రామానికి చెందిన రసూల్ కుమారుడు హాసిన్ (18) పిలేరు పట్టణంలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. అతనికి కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఈ కారణంతో సోమవారం సాయంత్రం పీలేరు శివారులోని రాజీవ్ కాలనీ సమీపంలోని రైల్వే పట్టాలపైకి వచ్చాడు. తిరుపతి నుంచిగుంతకల్లు వెళ్ళు రైలుకు ఎదురుగా నిలబడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అప్పటికె చీకటి పడడం, ముఖం విద్రమవడంతో గుర్తించడానికి వీలు పడలేదు. మంగళవారం రైల్వే పోలీసులు సంఘటనా స్థిబానికి చేరుకునే సమయానికి మృతుడి తల్లిదండ్రులు అక్కడికి చేరుకుని చనిపోయింది. మా బిడ్డే అని నిర్ధారించారు.రైలు పైలెట్ తెలిపిన ప్రకారం విద్యార్థి ఆత్మహత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రైల్వే పోలీసులు తెలిపారు. బాగా చదువకుని ప్రయోజకుడై.. కుటుంబాన్ని ఉద్ధరిస్తాడ ను కుంటే ఇలా జరిగిందేమిటి దేవుడా.. మా బిడ్డను మాకు కాకుండా చంపేశావాఅంటూ తల్లిదండ్రులువిలపించడాన్ని చూపరులను కంటతడి పెట్టించింది.

శవన సురేష్ కుటుంబసభ్యులను పరామర్శించిన గంటా నరహరి

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట మండలం లోని బ్రాహ్మణపల్లి గ్రామ నివాసి టిడిపి వీరాభిమాని పార్టీ శవన సురేష్ నాయుడు కొద్దిరోజుల క్రితం అనుమానాస్పదంగా మృతి చెందిన విషయం మనందరికీ తెలిసినదే. మంగళవారం తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు ఎంపీ అభ్యర్థి గంటా నరహరి "శవన సురేష్ నాయుడు" ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ,పార్టీ తరఫున మేమంతా అందుబాటులో ఉంటామని ఏ అవసరం వచ్చిన తనకు ఫోన్ చేయ మని ధైర్యాన్ని నింపి భరోసా కల్పించారు.శవన సురేష్ నాయుడు" చనిపోవడం చాలా బాధాకరం అన్నారు.సురేష్ నాయుడు మృతి పై వారు మాతృమూర్తి కొంతమంది మీద హత్య చేశారని పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. దానిపై పోలీసులు విచారణ జరిపి నిష్పక్ష పాతంగా కేసు కట్టి అనుమానితులను విచారించవలసిందిగా పోలీస్ శాఖను కోరారు.విచారణ జరిపి సురేష్ నాయుడు మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించి వారి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. వీరి వెంట టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దిపల్లి ప్రతాప్ రాజు, మందా శ్రీనివాసులు, కుమార్, సుబ్బ నరసయ్య, గుగ్గిళ్ళ చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, హరీష్, రెడ్డి నాయుడు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఇంద్రజాల ప్రదర్శన

విశాలాంధ్ర - రాజంపేట: స్థానిక ఫ్యూచర్ మైండ్స్ స్కూల్లో మంగళవారం జాదుగర్ టైగర్ మహమ్మద్ నెల్లూరు వాసి ప్రదర్శించిన ఇంద్రజాల ప్రదర్శన విద్యార్థులను ఆశ్చర్యానికి లోను చేయడమే కాకుండా వారిలో తాము కూడా ఇంద్రజాల ప్రదర్శన చేయాలనే ఆలోచన కల్పించారు. 6వ తరగతి చదువుతున్న ఒక అమ్మాయిని గాల్లో తేలుతూ చెయ్యడం విద్యార్థులతో పలు విన్యాసాలతో కూడిన ఐటమ్స్ చేపించి చేసిన ఇంద్రజాలం ఆకట్టుకుంది. కార్యక్రమంలో కరెస్పాండెన్స్ నంద కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి ప్రోగ్రామ్ చూడడం వల్ల సైన్స్ మీద ఒక అవగాహన రావడం మెంటల్ రిలాక్స్ పొందడమే కాకుండా కళాకారులను ప్రోత్సహించాల న్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆందోళనలు

విశాలాంధ్ర-వీరబల్లి : దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యా య సమస్యల పరిష్కారానికి దశల వారీ ఆందోళనకు పిలుపినిచ్చినట్లు బహుజన్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మనోజ్ కుమార్, మోహన్ రావులు తెలిపారు. ఈ రోజు వారు విజయవాడలో మువ్వా రామలింగం ఏపీ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ వారిని కలిసి నోటీలిచ్చారు. వారు మాట్లాడు తూ కింది సమస్యలు పరిష్కరిం చాల్సిందిగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ పర్రె వెంకట్రావ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్స్ పల్లం వేణుగోపాల్, కైతేపల్లి దాస్ ,ట్రెజరర్ యాంటోనీ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పల్లం రామచంద్ర ,నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి వైసీపీలో చేరికకు రంగం సిద్ధం

జీవీని కలసిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశంపార్టీ క్రియాశీలక సభ్యులు మాజీ ఎమ్మెల్యే జీవి శ్రీనాధ రెడ్డి వైసీపీలో చేరేందుకు దాదాపు రంగంతోపాటు ముహూర్తంకూడా ఖరారు అయిందని తెలి సింది. ఈ సందర్భంగా నేడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మదనపల్లెకు రానున్న సందర్భంలో ముందస్తుగా వైసీపీ నేతలు, నాయకులు జీవి.శ్రీనాథ్ రెడ్డిని కలిశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మదనపల్లెకు నేడు వస్తున్న సందర్భంగా అదేరోజు పీలేరులో దేవాలయం ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యంగా పాల్గొనాల్సి ఉండగా ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి లేదా వచ్చే ఏడాది నూతన సంవత్సరంలో వైసిపి తీర్థం పుచ్చు కోనున్నట్లు సమాచారం. రెండు పర్యాయాలు పీలేరు శాసన సభ్యులుగా ఉన్న సందర్భంలో ఆయన టీడీపీ తరపున అనేక కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాల పట్లచురుగ్గా పాల్గొని అనేకసేవలు అందించారు. 2009,2014లోనూ ఆయన మరోమారు టిడిపి టికెట్ ఆశించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మైనార్టీ వారికే టికెట్టు కేటాయించారు. అయినా పార్టీకే సేవలు అందిస్తూ పలు కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ అధికారం కోల్పోయి వైసిపి ప్రభుత్వం వచ్చినప్పుడు కాస్త ఇబ్బందులు పడిన తమకు టిడిపి అధిష్టానమే పక్కన పెట్టిందని మనస్థాపంతో కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. అయినా అప్పట్లోనే 2019లో వైసీపీలో చేరాలని ఆయన చిరకాల ప్రత్యర్థి అయిన ప్రస్తుత రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో పాటు పలువురు వైసీపీ నేతలు కలిశారు. అది కొన్ని అనివార కారణాలవల్ల వాయిదా పడిన ప్రస్తుతము ఆయన టిడిపిని వీడి వైసిపి తీర్థం పుచ్చుకునేందుకు దాదాపు రంగం సిద్ధమైనట్లు తెలిసింది.ఈలోపు మరోమారు వైసిపి నాయకులు నేతలు ఆయనను కలిసి వైసీపీలో చేరాలని కలిశారు.

జిల్లాస్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికైన శ్రీహరి నాయుడు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చిన్నమండెం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న శ్రీహరి నాయుడు జిల్లా స్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టరు శ్రీరాములు తెలిపారు. అండర్-14 విభాగంలో వైయస్ ఆర్ జిల్లా స్టేడియం లో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ స్థాయి పోటీల నుండి జిల్లా స్థాయి క్రికెట్ జట్టుకు ఎంపి కయ్యాడు. ఈ సందర్భంగా మంగళ వారం పాఠశా లలో శ్రీహరి నాయుడు ను ప్రధానోపాధ్యాయులు జయచంద్ర, ఉపాధ్యాయ సిబ్బంది అభినం దిం చారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు.

దళితుల శ్మశాన వాటికకు స్థలం చూపడంలో రెవెన్యూ అధికారుల వివక్ష

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: దళితులకు స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించడంలో చిన్నమండెం మండల రెవెన్యూ అధికారులు వివక్ష ప్రదర్శిస్తున్నారని, జిల్లా అధికార యంత్రాంగం జోక్యం చేసుకొని దళితులకు అనుకూలంగా ఉన్న సర్వేనెంబర్ 228/1 నందు కేటాయించడానికి తగు చర్యలు తీసుకోవాలని, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మంద్యం సుధీర్ కుమార్ డిమాండ్ చేశారు. బోనమల దళిత వాడకు చెందిన ప్రజలతో గ్రామానికి దగ్గర్లో అగ్రవర్ణాల చేతిలో అన్యాక్రాంతానికి గురై ఉన్న ప్రభుత్వ భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ,చిన్నమండెం మండలం, బోనమల లో 30 దళిత దళిత కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు. తరతరాలుగా వీరికి స్మశాన వాటిక లేకపోవటంతో, చనిపోయిన వారిని గ్రామానికి సుదూర ప్రాంతంలో ఉన్న, వారి వారి సొంత పొలాలలో పూడ్చుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఇప్పటికే దళితవాడ ప్రజలు అనేక సంవత్సరాలుగా దళితవాడకు స్మశాన వాటిక స్థలాన్ని మంజూరు చేయాలని కోరినప్పటికీ ఆ గ్రామ వీఆర్వో స్పందించలేదని అన్నారు. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ గారు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని దళిత వాడలకు స్మశాన వాటిక కు స్థలాలను గుర్తించి, ప్రతిపాదనలను పంపాలని ఆదేశించడంతో, విధి లేని పరిస్థితులలో బోనముల దళిత వాడకు స్మశాన వాటిక స్థలాన్ని గుర్తించి, కేటాయించవలసిన అనివార్య పరిస్థితి మండల రెవెన్యూ అధికారులకు ఏర్పడిందని అన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో మండల తహసిల్దారు మూడు రోజుల కిందట దళిత వాడకు వెళ్లి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న రాళ్లు, రప్పలతో కూడిన గరుగు నేలను కేటాయించే విధంగా జిల్లా కలెక్టరుకు ప్రతిపాదనలు పంపారని తెలిపారు. అయితే దళితవాడ ప్రజలు తహసీల్దారు ప్రతిపాదించిన స్థలాన్ని వ్యతిరేకిస్తున్నప్పటికీ, గ్రామానికి అర కిలోమీటరు దూరంలో ఉన్న సర్వేనెంబర్ 228/1 నందు గల ఒక ఎకరా 32 సెంట్లు గల స్థలాన్ని కేటాయించాలని కోరుతున్నప్పటికీ, దళితవాడ గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తుంగలో తొక్కి మండల తహసిల్దారు దళితుల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నాడని అన్నారు. వెంటనే తహసిల్దారు పంపిన ప్రతిపాదనల జాబితాను వెనక్కి తెప్పించి, ఆస్థానంలో దళితులు కోరుకుంటున్న స్థలానికి ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బోనమల దళితవాడ గ్రామ ప్రజలతో కలిసి దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం నాడు మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి చిన్నమండెం మండల అధ్యక్ష, కార్యదర్శులు పందరయ్య, రెడ్డి సుధాకర్ లతోపాటు బోనమల దళితవాడ ప్రజలు పాల్గొన్నారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా అన్నమయ్య జిల్లా , రాయచోటి లోని నేతాజీ సర్కిల్ , ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జరిగిన జిల్లా కబడ్డీ పోటీల్లో రాయచోటి బాలికల జట్టు, రైల్వేకోడూరు బాలుర జట్టు విజేతలుగా నిలిచాయి అని జిల్లా కోచ్ షఫీ, రాయచోటి నియోజకవర్గం ఇన్చార్జి రేడ్డెయ్య సంయుక్త ప్రకటనలో తెలిపారు. జిల్లా పోటీల్లో గెలిచిన జట్లు త్వరలో నగిరిలో జరగబోయే పోటీల్లో పాల్గొంటాయన్నారు. గెలుపొందిన జట్లకు చీఫ్ కోచ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు, పీడీల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పీఈటీలు, పీడీలు పాల్గన్నారు.

రాంప్రసాద్ రెడ్డి సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి నియోజకవర్గంలోని గుంటిమడుగు, కాటీమాయకుంట, లక్కిరెడ్డి పల్లె గ్రామాలలో పర్యటించిన రాయచోటి టిడిపి నియోజకవర్గ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి పూలదండలు, మంగళ వాయిద్యాలు,బాణ సంచాలతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. సందర్భంగా ఆయన పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ వారి పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు.తర్వాత గుంటిమడుగు నల్లగొండ పల్లె లో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకులు, కుళాయిలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలోని పలు సమస్యల గురించి ఆయనకు తెలియజేశారు.రాంప్రసాద్ రెడ్డి బదిలిస్తూ అన్ని వేళలా కార్యకర్తలకు,ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.. ఇ కార్యక్రమంలో మహేష్ రెడ్డి, కిరణ్, వెంకటరమణ, జై చంద్రారెడ్డి, బాబు రెడ్డి, మధుసూదన్ రెడ్డి, భయా రెడ్డి, కొల్లు రమణ, డీలర్ రమణ, నాగార్జున రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, రవీంద్ర, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దళితులపైన రెవెన్యూ అధికారులకు చిన్నచూపు తగదు

మాల మహానాడు ఐక్యవేదిక డిమాండ్

విశాలాంధ్ర-పీలేరు: దళితులపై రెవెన్యూ అధికారుల చిన్నచూపు తగదని మాల మహానాడు ఐక్య వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంటేరు వాండ్లపల్లి దళితవాడలో సుమారు ఎనిమిది కుటుంబాలు షెడ్యూల్ క్యాస్ట్ కులానికి చెందినవారు స్థిర నివాసులు అదే గ్రామానికి చెందినఇతర కులాలు వారు దళితులని తాగునీటి బోరు కాడికి తాగు నీరు పట్టకూడదని అలా పట్టితే అంటరాని వాళ్ల మైలు పడుతుంది... మీరు మా బోరు కాడికి రాకూడదు.. బోరు మాది అంటున్నారని, వీరికి తాగునీరు సమస్య కాకుండా దారి వీరి ఇంటికి వెళ్ళడానికి దారి లేకుండా పూర్వకాలం నుంచి దారి ఉండగా ప్రభుత్వం వారు సిసి రోడ్డు వేసినారు ఆ దారింటి మీరు వెళ్ళకూడదు మీరు తక్కువ కులస్తులని చాలా హింసిస్తున్నారు. దళితులకు ఎవరైనా చనిపోతే వంకల్లో వాగుల్లో ఏట్లో పూడ్చిపెట్టేందుకు లేదని, వీరికి శ్మశానం పూర్తిగా లేదు. శవాన్ని తీసుకువెళ్లడానికి కూడా దారి ఇవ్వలేదు. మీరు నడవకూడదు. మాల మహానాడు ఐక్యవేదిక గతంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ సమావేశం లో మాల మహానాడు ఐక్యవేదిక మండలంలో ఉన్న దళితులు సమస్యలు స్మశానవాటికలు త్రాగునీరు దారి సమస్యల పైన మానిటింగ్ సమావేశంలో గుజ్జం నారాయణ రెవెన్యూ అధికారులకు తెలిపారు. కానీ రెవెన్యూ అధికారులు, తహశీల్దారు రవి ఎటువంటి దీనిపైన విచారణ చేయకుండా కాలయాపన చేశారు గతంలో కూడా మా సమస్యల పైన మాల మానాడు ఐక్యవేదిక ఆధ్వర్యంలో తహశీల్దార్ వినతిపత్రం ఇచ్చామని, కానీ ఇంతవరకు తహశీల్దారు ఎటువంటి న్యాయం చేయలేదు. దళితులు సమస్యలు పట్టని తాహసిల్దారు వారికి ఎన్నో మార్లు తెలియజేసినాము కానీ ఆయన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జం నారాయణ అన్నారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న గాని దళితులకు స్వేచ్ఛ సమానత్వం దళితుల హక్కులు కూడా స్వేచ్ఛ సమానత్వం లేకుండా పోయిందన్నారు. ఈ రాజ్యం ప్రజాస్వామ్య దేశం దళితులకు స్వేచ్ఛ సమానం జీవించే హక్కు లేదా ప్రభుత్వ అధికారులు ప్రతి సమస్యను ఫిర్యాదు వచ్చినవంటే తక్షణం స్పందిస్తే రెవెన్యూ అధికారులు ఇటువంటివి పునరావతం కాకుండా పరిష్కారం అయ్యే మార్గం అనేది ఉంటుంది అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జం నారాయణ తెలియజేశారు తాహసిల్దార్ వెంటనే మీ సమస్య దారి సమస్య తాగునీటి సమస్య స్మశానం వాటిక తక్షణం పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా పీలేరు మండల అధ్యక్షులు కంభం సతీష్ రెడ్డిజోక్యం చేసుకొని దళితులకు ప్రత్యేకంగా ఎంపీపీ జనరల్ ఫండ్స్ ప్రత్యేకంగా దళితులకు తాగునీటి బోరు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురం నారాయణ రాయలసీమ రీజనల్ కన్వీనర్ రామానుజులు, జిల్లా నాయకులు పాటూరు దామోదరం, జిల్లా నాయకులు మద్దెల రమేష్, మండల అధ్యక్షులు సి మల్లికార్జున, నాయకులు ప్రధాన కార్యదర్శి బెల్లం పురుషోత్తం, నాయకులు జనార్ధన ఆనంద్, నాగరాజు, డి రమణ, కే అమరనాథ్, సుబ్రమణ్యం, మహిళలు ఒంటర్లపల్లి పాల్గొన్నారు.

రక్తదానం అవగాహన పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులో ప్రసాద్ బాబు కార్యా లయంలో దీపబ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యం లో రక్తదానం అవగాహన కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను మాజీ టిటిడి పాలకమండలి సభ్యులు రాయచోటి టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు చేతులమీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జునరెడ్డి, సుగవాసి శ్రీనివాసులు, లాయర్ సతీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సహదేవా, ఆఫ్రోజ్, కటారు శివ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న సీఐ లింగప్ప

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చిన్నమండెం మండలం దేవగుడిపల్లె వద్ద సోమవారం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రోడ్డు పై పడివున్న వ్యక్తి ని చూసి అటుగా వెళుతున్న రాయచోటి రూరల్ సీఐ లింగప్ప చూసి కారు ఆపి అక్కడే అతని కి ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రి కి తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవగుడిపల్లె గ్రామానికి చెందిన గాలి శ్రీనివాసులు(45) టీవీఎస్ ఎక్స్ ఎల్ లో వెళుతుండగా మార్గ మధ్యంలో దేవగుడిపల్లె వద్ద బొలెరో ఫికప్ వాహనం వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నడిరోడ్డు పై పడి ఉన్న శ్రీనివాసులు ను అటుగా మదనపల్లె సీఎం బందోబస్తు విధులకు వెళ్తున్న రాయచోటి రూరల్ సీఐ లింగప్ప చూసి గాయపడి ఉన్న శ్రీనివాసులు ను స్థానిక సహాయంతో వెంటనే అక్కడే ప్రథమ చికిత్స అందించి అందించి 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన పై చిన్నమండెం పోలీసులు కేసు నమోదు చేశారు.

రక్తదానం చేయండి.. ప్రాణ దాతలు కండి..

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆపదలో వున్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ అధ్యక్షులు షేక్ మహమ్మద్ పేర్కొన్నారు. గర్భిణీకి రక్తం అవసరం కాగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఉపాధ్యక్షులు హరీష్ చంద్ర ఆమె కుటుంబ సభ్యులు సంప్రదించగా ఆయన స్నేహితుడు తిరుమల అనిల్ కుమార్ చేత దీప బ్లడ్ బ్యాంక్ లో రక్తదానం చేయించారని తెలిపారు అయన తెలిపారు. రక్తదానాన్ని గొప్పదానంగా పరిగణిస్తారని, ఒకరు రక్తదానం చేయడం వల్ల ముగ్గురి ప్రాణాల్ని కాపాడవచ్చునని, అందుకే రక్త దానం చేసే వారిని ప్రాణదాతలుగా అభివర్ణిస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి 3 నెలలకు ఒక సారి ఖచ్చితముగా రక్త దానం చేయాలని రక్తదానం చేయడం వలన మనతో పాటు ఇతరులు కూడా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దీప బ్లడ్ బ్యాంక్ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, ఉపాధ్యక్షులు హరీష్ పాల్గొన్నారు.

ఉచిత ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదును సద్వినియోగం చేసుకోండి..

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఎమ్మెల్సీ ఉచిత నమోదు కార్యక్ర మాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ప్రతిభ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శివ గంగి రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి పట్ట ణం లోని ప్రతిభా కళాశాల నందు గత మూడు రోజులుగా పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించి ఉచిత ఓటు హక్కు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండ్ శివ గంగిరెడ్డి,యూత్ ఐకాన్ వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభా కళాశాల చైర్మన్ శివ గంగిరెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం లో అర్హులైన పట్టబద్రులు, ఉపాధ్యాయులు డిసెంబర్ 9వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారు డిగ్రీ మార్క్ లిస్ట్, ఫోటో, ఆధార్ కార్డ్, మొబైల్ నెంబర్, తదితర వివరాలతో కళాశాల నందు జరుగుతున్న ఉచిత ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వినయ్ కుమార్ మాట్లాడుతూ రాయచోటి ప్రజలు ఈ ఒక్క అవకా శాన్ని ఊహించు కోవాలని కోరారు మరిన్ని వివరాలకు 6281453550, 8367440762 ఫోన్ నెంబర్ ని సంప్రదించాలని తెలిపారు.

పాదయాత్రలో పూలు కుంట సర్పంచ్

విశాలాంధ్ర-గాలివీడు:సర్పంచుల నిధుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై రాష్ట్ర సర్పంచులు చేపట్టిన తిరుమల పాదయాత్రలో పూలు కుంట సర్పంచ్ పార్థసార ది రెడ్డి పాల్గొన్నారు. మంగళ వారం రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో అలిపిరి నుంచి చేపట్టిన పాదయాత్రలో సర్పంచ్ పాల్గొన్న వెంటనే తిరుపతి పోలీసులు పాదయాత్ర చేస్తున్న వారిని అడ్డుకొని రామ చంద్రపురం పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్లో వుంచి సొంత పూచికత్తుపై ఎస్సై విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

వంకను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి: సీపీఐ

విశాలాంధ్ర-గాలివీడు: మండలం కేంద్రంలోని చక్కావాండ్లపల్లె నుండి ఓ సినిమా థియేటర్ వరకు ఉన్న వంకను ఆక్రమణ చేసిన భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి నచ్చు భాస్కర్, సహాయ కార్యదర్శి పురం కృష్ణమూర్తి డిమాండ్ చేశారు.మంగళవారం ఆక్రమిత వంక పోరంబోకు స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం కేంద్రంలోని భూ కబ్జాదారులు వాగులు వంకలు చెరువులు సైతం వదలకుండా కబ్జాలు చేస్తున్నారన్నారు.అందులో భాగంగా సర్వే నంబర్ 1326 గల 38 సెంట్లు వంక ను భూ కబ్జాదారులు పూర్తిగా ఆక్రమించి నివాసాలు నిర్మించుకున్నారు.ఇప్పటికైనా రెవెన్యూ యంత్రాంగం కదిలి వాగును కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను వాగులు వంకలు కాపాడాలని లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఆసుపత్రిలో ప్రసవాలు తప్పనిసరిగా చేయించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు తప్పనిసరిగా చేయించాలని ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ ఆఫీసర్ డాక్టర్ రమణ పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లిలోని కమ్యూనిటీ ఆసుపత్రిని ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి ల్యాబ్ టెక్నీషియన్ ఎక్రే గదులు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి ఒక్కటి రోగులకు ఉచితంగా సేవలు అందించాలని ఆయన అన్నారు. కానీ కాన్పులు సమయంలో బాధితుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు కొన్ని ఫోన్ కాల్స్ తమ దృష్టికి వచ్చినట్లు ఆయన అన్నారు. విధుల్లో ఎలాంటి అలసత్వం వహించిన చర్యలు తప్పవని ఆయన సిబ్బందికి హెచ్చరించారు. అనంతరం రూ.7 కోట్లతో నిర్మిస్తున్న అదనపు గదులను ఆయన పరిశీలించారు. రికార్డులు కచ్చితంగా నిర్వర్తించాలని రక్త నమూనాలు సేకరించి తగు చికిత్సలు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగి ఆసుపత్రికి వచ్చిన వారిని వీలైనంతవరకు చికిత్స నిర్వహించాలని ఏ ఆసుపత్రికి రెఫర్ చేయకూడదన్నారు. ఆసుపత్రికి సంబంధించిన సిబ్బంది డాక్టర్లు సకాలంలో విధులకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసులు, డిపిఎమ్ఓ నాగ శేషారెడ్డి, డిపిఓ నారాయణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ నీలోఫర్ బేగం, కీర్తి రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ లకు ఇచ్చిన మాట సీఎం నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రం లో వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన మాట ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిలబెట్టుకోవాలని, 30న మదనపల్లి లో జరిగే సమావేశంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. రాయచోటి మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒడిషా ప్రభుత్వం ఆ రాష్ట్రంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా అడుగులు వేస్తున్నదన్నారు. మాట తప్పను మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంలో,సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంలో మాట తప్పాడని,మడమ తిప్పాడని అన్నారు.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ముఖ్యమంత్రి గతంలో యిచ్చిన హామీలను అమలు చేయాలని ఆ దిశగా బుధవారం మదనపల్లి జరిగే సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, శేషాద్రి బాబు.హరి, ఏఐటీయూసీ రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య పాల్గొన్నారు.